manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

83414 67971

సంపుటి : 03 , సంచిక : 03 సోమవారం 03 - 08 - 2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,



డ్రగ్స్ పీడ వదలాలి

నషా ముక్త్ యువ' కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ 'నషా ముక్త యువ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతలో స్ఫూర్తి నింపేందుకు ఒక సమగ్ర ప్రచారకార్యక్రమంగా 'నషా ముక్త యువ'ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు.

ఇంటర్నెట్ డెస్క్: యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నషా ముక్త యువ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతలో స్ఫూర్తి నింపేందుకు ఒక సమగ్ర ప్రచారకార్యక్రమంగా 'నషా ముక్త యువ'ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు. తాముంటున్న ప్రాంతాల్లో సానుకూల మార్పులకు కారకులుగా యువత నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని ప్రధాని చెప్పారు.'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు దేశ యువత ఆరోగ్యంగా ఉండటం అవసరమని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమం వ్యక్తులకే కాకుండా కుటుంబాలు, దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించామని అన్నారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది దేశవ్యాప్తంగా అమలయ్యే స్థాయికి విస్తరించిందని చెప్పారు. ఈ క్యాంపెయిన్‌లో 125 ఆధ్యాత్మిక సంస్థలు కూడా చేరాయని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం దిశగా కృషి చేస్తున్నాయని అన్నారు.

'కొన్ని పనులను పూర్తి చేసేందుకు ఒక వ్యక్తి సామర్థ్యం సరిపోదు. ఇలాంటి విషయాల్లో ఒంటరిపోరాటంతో అలసట, నిస్పృహ ఆవరిస్తాయి. కానీ అనేక మంది కలికట్టుగా రంగంలోకి దిగితే ఆ ఐక్యత నుంచి స్ఫూర్తి పొంది లక్ష్యాన్ని సాధించవచ్చు' అని ప్రధాని అన్నారు. ఇప్పటికే లక్షలాది మంది యువత ఇక డ్రగ్స్ జోలికి

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని

పూర్తి చేయడమే నా లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి



ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.

నల్లగొండ, ఆగస్టు 2 ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (ఎవశ్రీఖఅస్త్రుఖు వీఅఅఱర్‌వతీ ఖశీఎఫ్‌అతీవససఎ ఎవఅఎఫ్ =వససఎ) వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు.

ఆగస్టు 5న సీజేపీ కీలక సమావేశం..

భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం..



నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై ఆందోళనలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సీజేపీ సంస్థ ఆగస్టు 5న కీలక సమావేశాన్ని నిర్వహించనుంది.

నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై ఆందోళనలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సీజేపీ (జజ్రీ) సంస్థ ఆగస్టు 5న కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో వ్యవస్థాపకుడు అభిజిత్ నివాసంలో కోర్ కమిటీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనుంది (జజ్రీ ఎవఫ్ఱఅస్త్ర).గత నెల రోజులుగా చేపట్టిన ఉద్యమంపై సమీక్షతో పాటు, ఇకపై అనుసరించాల్సిన వ్యూహంపై నిర్ణయాలను కూడా ఈ సమావేశంలో తీసుకోనున్నారు. రాష్ట్రాల వారీగా విద్యార్థులు, వాలంటీర్లు, కార్యకర్తల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సూచనలను కూడా కోర్ కమిటీ చర్చించనుంది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం. తదుపరి దశలో చేపట్టే ఉద్యమాలు, కార్యక్రమాలపై కూడా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది (జజ్రీ ూబస్త్రబర్ 5



ఉజ్జయిని మహంకాళి ఆలయానికి సీఎం రేవంత్ రెడ్డి

లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి.. మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క

అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో,

బోనాలను గతంలో పట్టించుకోలేదు..

కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా: కేటీఆర్



సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్

గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ

కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి

వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా

మాంసం ప్రియులకు ఊరట..

దిగివచ్చిన చికెన్, గుడ్ల ధరలు



గత నెల రోజులుగా పెరిగిన చికెన్, గుడ్ల ధరలు తగ్గుముఖం

ప్రస్తుతం రూ. 250- రూ. 250 మధ్య లభిస్తున్న చికెన్

ఒక్కో గుడ్డు ధర రూ. 6 నుంచి రూ. 7 మధ్యలో లభ్యం

సరఫరా మెరుగుపడటమే ధరల తగ్గుదలకు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

నషా ముక్త్ యువ' కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని

యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ 'నషా ముక్త యువ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతలో స్ఫూర్తి నింపేందుకు ఒక సమగ్ర ప్రచారకార్యక్రమంగా 'నషా ముక్త యువ'ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు.

ఇంటర్నెట్ డెస్క్: యువతకు డ్రగ్స్ పీడ వదిలించే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నషా ముక్త యువ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా యువతలో స్ఫూర్తి నింపేందుకు ఒక సమగ్ర ప్రచారకార్యక్రమంగా 'నషా ముక్త యువ'ను ప్రారంభించామని ప్రధాని తెలిపారు. తాముంటున్న ప్రాంతాల్లో సానుకూల మార్పులకు కారకులుగా యువత నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామని ప్రధాని చెప్పారు.'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేసుకునేందుకు దేశ యువత ఆరోగ్యంగా ఉండటం అవసరమని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమం వ్యక్తులకే కాకుండా కుటుంబాలు, దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించామని అన్నారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది దేశవ్యాప్తంగా అమలయ్యే స్థాయికి విస్తరించిందని చెప్పారు. ఈ క్యాంపెయిన్‌లో 125 ఆధ్యాత్మిక సంస్థలు కూడా చేరాయని చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజం దిశగా కృషి చేస్తున్నాయని అన్నారు.

'కొన్ని పనులను పూర్తి చేసేందుకు ఒక వ్యక్తి సామర్థ్యం సరిపోదు. ఇలాంటి విషయాల్లో ఒంటరిపోరాటంతో అలసట, నిస్పృహ ఆవరిస్తాయి. కానీ అనేక మంది కలికట్టుగా రంగంలోకి దిగితే ఆ ఐక్యత నుంచి స్ఫూర్తి పొంది లక్ష్యాన్ని సాధించవచ్చు' అని ప్రధాని అన్నారు. ఇప్పటికే లక్షలాది మంది యువత ఇక డ్రగ్స్ జోలికి వెళ్లబోమని ప్రతినబూనారని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్‌తో కలిగే ముప్పుపై ప్రచార కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం నిర్వహించనున్నారు. దీంతో, పాటు యువతలో ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు రకరకాల క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చలతో పాటు సామాజిక స్థాయిలో కూడా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఆగస్టు 5న సీజేపీ కీలక సమావేశం.. భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం..

నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై ఆందోళనలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సీజేపీ సంస్థ ఆగస్టు 5న కీలక సమావేశాన్ని నిర్వహించనుంది.నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై ఆందోళనలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సీజేపీ (జజ్రో) సంస్థ ఆగస్టు 5న కీలక సమావేశాన్ని నిర్వహించనుంది. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో వ్యవస్థాపకుడు అభిజిత్ నివాసంలో కోర్ కమిటీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనుంది (జజ్రో ఎవవ్-అఅస్త్ర).గత నెల రోజులుగా చేపట్టిన ఉద్యమంపై సమీక్షతో పాటు, ఇకపై అనుసరించాల్సిన వ్యూహంపై నిర్ణయాలను కూడా ఈ సమావేశంలో తీసుకోనున్నారు. రాష్ట్రాల వారీగా విద్యార్థులు, వాలంటీర్లు, కార్యకర్తల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సూచనలను కూడా కోర్ కమిటీ చర్చించనుంది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం. తదుపరి దశలో చేపట్టే ఉద్యమాలు, కార్యక్రమాలపై కూడా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది (జజ్రో-ూాబజ్రబర్ 5 ఎవవ్అఅస్త్ర).

విద్యార్థి నిరసనల అంశంపై స్పందిస్తూ పిల్లలను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు (చీజుజు జూతీశీవర్). అయితే క్షమాపణలతో సరిపెట్టకుండా విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ డిమాండ్ చేశారు. అలాగే జులై 20న జరిగిన పోలీసు చర్యపై ప్రభుత్వం అధికారికంగా క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. ఏదేమైనా ఆగస్టు 5 సమావేశం అనంతరం సీజేపీ ఉద్యమం ఏ దిశగా సాగనుందనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశముంది.

దేశవ్యాప్తంగా ప్రకృతి ప్రేమికులను ఏకం చేసిన గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా--2026

ఐదు రోజుల హరిత మహోత్సవం ఘన విజయంతో ముగింపు

డా. గౌతమ్ రెడ్డి....

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 2:

ప్రకృతిని ప్రేమించే ప్రతి ఒక్కరికి పచ్చని పండుగగా నిలిచిన గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా--2026 ఐదు రోజుల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని ఆదివారం ఘనంగా ముగిసిందని మేళా వ్యవస్థాపకుడు డా. గౌతమ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న నర్సరీ నిర్వాహకులు, ప్రకృతి ప్రేమికులు, ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సందర్శకుల విశేష ఆదరణతో ఈ మేళా అద్భుత విజయాన్ని నమోదు చేసుకుందని హర్షం వ్యక్తం చేశారు.పతి సంవత్సరం జనవరి, ఆగస్టు నెలల్లో ఈ మేళాను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, సాధారణ నర్సరీల మాదిరిగా కాకుండా దేశంలోని అత్యుత్తమ, అరుదైన, ప్రీమియం, దిగుమతి చేసిన మొక్కలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా ప్రత్యేకత అని తెలిపారు.అస్సాం, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, బీహార్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ప్రముఖ నర్సరీ సంస్థలు ఈ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేసి వేలాది రకాల మొక్కలను ప్రదర్శించాయని చెప్పారు. చిన్న అలంకార మొక్కల నుంచి అరుదైన దిగుమతి మొక్కలు, భారీ ల్యాండ్‌స్కేప్ చెట్ల వరకు రూ.10 నుంచి రూ.5 లక్షల విలువైన మొక్కలు అందుబాటులో ఉండగా, ప్రకృతి ప్రేమికులు విశేష ఆసక్తితో కొనుగోలు చేశారని వెల్లడించారు.మొక్కలకు ధర కట్టవచ్చు కానీ ప్రకృతికి విలువ కట్టలేమని పేర్కొన్న డా. గౌతమ్ రెడ్డి, మేళాకు వచ్చిన సందర్శకులు మొక్కల ధరను కాకుండా వాటి అందం, అరుదైన ప్రత్యేకత, పర్యావరణానికి చేసే మేలును దృష్టిలో పెట్టుకుని కొనుగోలు చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఈ సందర్భంగా హెచ్ఎండీఏ అందించిన సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. హెచ్ఎండీఏ సహకారంతో రెండు లక్షల మొక్కలను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేయడం ఈ మేళాలో అత్యంత విశిష్ట ఘట్టంగా నిలిచిందన్నారు. పచ్చదనాన్ని విస్తరించాలనే సంకల్పంతో వేలాది మంది ఈ మొక్కలను సంతోషంగా స్వీకరించారని తెలిపారు.తాను వృత్తిరీత్యా వైద్యుడినైనా, ప్రకృతి, మొక్కలంటే ఉన్న అపారమైన ప్రేమతో ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఇలాంటి నర్సరీ మేళాలను నిర్వహిస్తున్నానని డా. గౌతమ్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన తమ నర్సరీ మేళాను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించడం జీవితంలో మరచిపోలేని గౌరవమని ఆయన గుర్తు చేసుకున్నారు.ఈ మేళా విజయవంతం కావడంలో తన భాగస్వామి విజయ్‌తో పాటు అన్ని రాష్ట్రాల నర్సరీ నిర్వాహకులు, వాలంటీర్లు, అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రకృతి ప్రేమికులు అందించిన సహకారం అమూల్యమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేల సమక్షంలో ఘనంగా ప్రారంభమైన ఈ హరిత మహోత్సవం, లక్షలాది మంది సందర్శకుల ఆదరణతో విజయవంతంగా ముగియడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని డా. గౌతమ్ రెడ్డి స్పష్టం చేశారు.



బోనాలను గతంలో పట్టించుకోలేదు.. కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా: కేటీఆర్

సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్‌గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మాంసం ప్రియులకు ఊరట.. దిగివచ్చిన చికెన్, గుడ్ల ధరలు

గత నెల రోజులుగా పెరిగిన చికెన్, గుడ్ల ధరలు తగ్గుముఖం ప్రస్తుతం రూ. 250– రూ. 250 మధ్య లభిస్తున్న చికెన్ ఒక్కో గుడ్డు ధర రూ. 6 నుంచి రూ. 7 మధ్యలో లభ్యం సరఫరా మెరుగుపడటమే ధరల తగ్గుదలకు కారణమంటున్న వ్యాపారులు

గత నెల రోజులుగా ఆకాశాన్నంటిన చికెన్, గుడ్ల ధరలు ఎట్టకేలకు దిగివస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ధరలు గణనీయంగా తగ్గడంతో సామాన్య, మధ్యతరగతి వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. నెల రోజుల పాటు పెరిగిన ధరలతో ఇబ్బంది పడిన మాంసం ప్రియులు, ప్రస్తుతం ధరలు అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు.గతంలో కిలో స్కిన్‌లెస్ చికెన్ ధర రూ. 300 నుంచి రూ. 330 వరకు పలకగా, ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 250 నుంచి రూ. 280 మధ్య లభిస్తోంది. గతంలో రూ. 8 నుంచి రూ. 9 వరకు పెరిగిన ఒక్కో గుడ్డు ధర, ఇప్పుడు రిటైల్ మార్కెట్‌లో రూ. 6 నుంచి రూ. 7కు తగ్గింది.ప్రాంతాల వారీగా ధరలను పరిశీలిస్తే.. తెలంగాణలోని వరంగల్‌లో కిలో చికెన్ అత్యల్పంగా రూ. 250కి విక్రయిస్తుండగా, హైదరాబాద్, కామారెడ్డిలలో రూ. 270గా ఉంది. నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో రూ. 280 పలుకుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, మార్కాపురంలో రూ. 260 ఉండగా, గుంటూరులో కిలో చికెన్ ధర రూ. 280 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో సరఫరా మెరుగుపడటం, డిమాండ్‌లో వచ్చిన మార్పుల కారణంగానే ధరలు తగ్గుముఖం పట్టాయని వ్యాపార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.నల్లగొండ, ఆగస్టు 2 ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (ఎవశ్రీఖఅస్త్రుఱు వీఱఅఱర్‌వతీ ఖశీఎఖ్అతీవనఎఎ ఎవఅఎఖ్ =వనఎఎ) వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు.కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు

ప్రజారోగ్యానికి అండగా ప్రభుత్వ దంత వైద్య కళాశాల

డా. హసన్ ఇమామ్ నక్వీ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత దంత వైద్య శిబిరం....

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 2:

ప్రజల్లో దంత ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో డా. హసన్ ఇమామ్ నక్వీ సమన్వయంతో ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్య నిపుణులు దంత పరీక్షలు నిర్వహించి, నోటి పరిశుభ్రత, దంతాల సంరక్షణ, దంత వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు అందించి, తదుపరి చికిత్సకు మార్గనిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ఓఎస్‌డీ ప్రతినిధులు, సామాజిక సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రషీద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త అజీజ్, సామాజిక సేవకురాలు సుధా జైన్ తదితర ప్రముఖులు పాల్గొని శిబిరాన్ని అభినందించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, దంత ఆరోగ్యం ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సమాజ ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వ దంత వైద్య కళాశాల చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.శిబిరానికి విశేష స్పందన లభించగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని దంత పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు, సలహాలు పొందారు. ఇలాంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని పలువురు అభిప్రాయపడ్డారు.



తెలంగాణ నామినేటెడ్ పోస్టుల భర్తీ... పీసీసీ కీలక ప్రకటన...

హైదరాబాద్ (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 2:

తెలంగాణ : నామినేటెడ్ పోస్టుల భర్తీ... పీసీసీ కీలక ప్రకట నతెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులకు సంబంధించి బిగ్ అప్డేట్ వచ్చింది. పీఏసీఎస్ పదవుల భర్తీకి అర్హులైన పార్టీ కార్యకర్తల పేర్లతో నివేదికలను వారంలోగా పంపాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి 60 శాతం పోస్టులు ఇచ్చేలా విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎలాంటి సిఫార్సులు లేకుండా నేరుగా ఎంపిక ప్రక్రియ చేపడతారు. ఈ విషయమై మంత్రి తుమ్మల, ఎంపీ వేం నరేందర్‌రెడ్డిలతో సమీక్ష నిర్వహించి, తుది జాబితాను సీఎం రేవంత్‌రెడ్డికి అందించనున్నారు..



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మహా ధర్నాని విజయవంతం చేయండి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 02.

ఎండింగ్ లో ఉన్న పి ఆర్ సి ని ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ తలపెట్టిన మహా ధర్నాను విజవంతం చేయాలనీ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి కోరారు.

ఆదివారం ప్రాథమిక పాఠశాల ధరూర్ మండల జగిత్యాల్ లో పనిచేస్తూ గతమాసంలో ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయురాలు యేల్లబోయిని శ్రీదేవి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని ఇవ్వని పక్షంలో సెప్టెంబర్ ఒకటి నాడు ఇందిరా పార్క్ హైదరాబాద్ లో దాదాపు 20వేల మంది ఉపాధ్యాయులతో మహా ధర్నా చేస్తామని తెలిపారు.అనంతరం శ్రీదేవి సేవలను కొనియాడారు. శ్రీదేవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం సురేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు, మండల విద్యాధికారి చంద్రకళ, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు ఏవిఎన్ రాజు, మహిళా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు జమున, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిత, వసంత, చందన,రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, మండల బాధ్యులు విద్యాదేవి, నాగరాణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా లారీ ఓనర్ అసోసియేషన్ గా బొమ్మల శంకర్ కు ఘనంగా సన్మానం...

మెట్ పల్లి :(మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 03

.

:ఫ్రెండ్షిప్ డే సందర్భంగా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ కోరుట్ల లారీ ఓనర్స్ అసోసియేషన్ అద్వర్యం లో జిల్లా లారీ ఓనర్ అసోసియేషన్ గా బొమ్మల శంకర్. సెక్రటరీ కార్యవర్గ సభ్యులు నరేష్ నరేందర్ శ్రీనివాస్ లను కోరుట్ల టౌన్ లారీ ప్రెసిడెంట్ లారీ ఓనర్ ప్రెసిడెంట్ అన్వర్ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఘనంగా సన్మానించిన కోరుట్ల లారీ ఓనర్. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నోటి సంరక్షణతో వ్యాధులను దూరం చేయొచ్చు...డాక్టర్. సృజన, డా.వనిత ల వెల్లడి....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 02.

నోటిని శుభ్రంగా ఉంచుకుంటూ సంరక్షించుకుంటే వ్యాధులు దూరంవుతాయని జగిత్యాలకు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి డాక్టర్. సృజన, వనితలు అన్నారు. జగిత్యాల జిల్లాలోనీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి గురువారం ఉచితంగా దంత వైద్య సేవలాందిస్తు ప్రజాధరణ పొందుతున్న జగిత్యాలలోని సృజన దంత వైద్యశాల 13 ఏళ్ళపూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆదివారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లో డాక్టర్.సృజన దంత ఆసుపత్రి పేరిట ఉచిత దంత వైద్య శిభిరం నిర్వహించి రోగులను పరీక్షించి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు మందులు ఉచితంగా అందిశేచారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ నక్క వనిత జగిత్యాలలో మాట్లాడుతూ నోటి సంరక్షణతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నోటిని క్లినింగ్ చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిభీరాలకు ఎప్పటిలాగే ప్రజల సహకారం ఉండాలని, మేము కూడా ప్రజలకు దంత సమస్యల గురించి అన్నీ విధాలుగా అవగాహనా కల్పిస్తామని డాక్టర్ వనిత భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామిరెడ్డి, ప్రజలు, పాల్గొన్నారు.



రిటైర్డ్ ఇంటర్ విద్యాధికారికి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సన్మానం...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 02.

.

ఆదివారం పదవీ విరమణ పొందిన జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బొప్పరాతి నారాయణ--సుజాతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సేవలను అభినందించారు.ఈ సందర్భంగా బొప్పరాతి నారాయణ--సుజాత లకు వారి కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలు, ఆనందం, ప్రశాంతతతో కూడిన సుఖసంతోషాల జీవితం గడపాలని ఆకాంక్షించారు.



చెస్‌తో మేధో వికాసం సాధ్యం

.- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి
- మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి
- జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్
- ఘనంగా అండర్--18 ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్--2026

జగిత్యాల టౌన్ (మణి సాక్షి)న్యూస్ ఆగస్టు02:

విద్యార్థులు చిన్ననాటి నుండి ఇష్టపడి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్‌లో గల శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్‌లో శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్, మాస్టర్ మైండ్ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అండర్--18 ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్--2026 ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని సూచించారు. చెస్ వంటి మేధోక్రీడలు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అన్నారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మొత్తం రూ. 15,100నగదు బహుమతులు, 28 ట్రోఫీలు అందజేశారు. ప్రథమ విజేతకు రూ. 4,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ ప్రదానం చేశారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ప్రశంసాపత్రం, ఉచిత భోజన సౌకర్యం



కల్పించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధో వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేఘమాల, రాజశేఖర్, చెస్ కోచ్‌లు అజయ్, శివ, వ్యాయామ ఉపాధ్యాయుడు గౌతమ్, ఉపాధ్యాయులు సురేందర్, నందిని, పూజిత తదితరులు పాల్గొన్నారు.

పాలాస గురుస్వామి పాలెపు కొండల్‌రావుకు ఘన సత్కారం...

జగిత్యాల(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగష్టు 02:

పొలాస అయ్యప్ప దేవాలయ గురుస్వామి శ్రీ పాలెపు కొండల్‌రావు ను హైదరాబాద్‌లోని హరి హర కళా భవన్ వేదికగా ఘనంగా సత్కరించారు. లలితా కళా సమాఖ్య వ్యవస్థాపకులు మహేంద్రవాది వేంకటేశ్వరరావు, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠాధిపతి శ్రీ చాముండేశ్వర స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సినీ నటులు కోట శంకర్‌రావు, హాస్యబ్రహ్మ జెన్నీ, దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా పాలెపు కొండల్‌రావు కు స్వాతంత్ర్య దినోత్సవ సువర్ణ కంకణం, అభినందన పత్రం, జ్ఞాపిక అందజేసి, “అయ్యప్ప సేవా వైభవ సామ్రాట్” అనే బిరుదుతో సత్కరించారు.ఈ సందర్భంగా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 108 మంది ప్రముఖులను ప్రత్యేక బిరుదులు, సత్కారాలు, జ్ఞాపికలతో ఘనంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని సత్కార గ్రహీతలను అభినందించారు.



మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ట్రాన్స్ జెండర్స్ విషయంలో అపోహా ఉండవద్దు..

- వారి కష్టాలను ఆలోచించాలి..
- దర్శకులు సునిల్ రెడ్డి సామాజిక బాధ్యతగా డాక్యుమెంటరీ తీయడం అభినందనీయం..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

హైదరాబాద్: (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 02:





మన సమాజంలో భాగమైన ట్రాన్స్ జెండర్స్ విషయంలో అపోహలు పెట్టుకోవద్దని వారి కష్టాలను గుర్తించి మనతోపాటు సమాన గౌరవం ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో "లజీబీట్ -- ఏ లీగల్ బాటిల్లె " డాక్యుమెంటరీ 50 రోజుల విజయోత్సవ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ అద్భుతమైన సామాజిక సందేశాత్మక చిత్రాన్ని రూపొందించిన దర్శకులు సునీల్ రెడ్డి కి, నిర్మాతలకు, కళాకారులకు, సాంకేతిక నిపుణులకు మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో "ట్రాన్స్‌జెండర్" అనే పదం వినగానే చాలామంది సంకోచిస్తారని అపోహలతో చూస్తారని మంత్రి అన్నారు. వారి జీవితంలో ఎదురయ్యే కష్టాలను అర్థం చేసుకోవడానికి బదులుగా వారిని దూరంగా ఉంచే పరిస్థితి ఉందని అలాంటి పరిస్థితుల్లో "లజీబీట్ -- ఏ లీగల్ బాటిల్లె " వంటి డాక్యుమెంటరీలు సమాజంలో అవగాహన తీసుకురావడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి అడ్లూరి తెలిపారు. దర్శకులు సునీల్ రెడ్డి ఒక వాణిజ్య చిత్రాన్ని ఎంచుకోకుండా, సమాజానికి అవసరమైన అంశాన్ని ఎంచుకొని ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల నిజ జీవితాన్ని ఎంతో హృద్యంగా చిత్రీకరించారని మంత్రి తెలిపారు. చిన్నప్పటి నుంచే పాఠశాలల్లో వేధింపులు, కళాశాలల్లో వివక్ష, కుటుంబ సభ్యుల నిరాకరణ, సమాజంలో అవమానాలు, విద్య, ఉద్యోగం, వైద్యం, గౌరవప్రదమైన జీవితం కోసం వారు చేసే పోరాటాన్ని ఈ చిత్రం అద్భుతంగా ఆవిష్కరించిందని మంత్రి అడ్లూరి అన్నారు. ఈ చిత్రం ప్రతి ఒక్కరిలో మానవత్వాన్ని, సమానత్వాన్ని పెంపొందించే ప్రయత్నం చేసిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ సమాజ అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ట్రాఫిక్ విభాగంలో 38 మంది, మెట్రో విభాగంలో 20 మంది, హైడ్రా హోంగార్డులుగా 16 మంది ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. కేవలం ఉద్యోగాలు మాత్రమే కాదు.. వారి ఆత్మగౌరవానికి, స్వావలంబనకు, సమాజంలో సమాన అవకాశాలకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు అని మంత్రి అన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా, ట్రాన్స్‌వుమన్ బ్రెస్ట్ ఇంప్లాంటేషన్ శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1.5 లక్షల విలువైన లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు గౌరవప్రదమైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.అదేవిధంగా విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఆరోగ్య సేవలు, సంక్షేమ పథకాలతో పాటు అర్హులైన ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు 2బీఎఖ గృహ పథకం ద్వారా కూడా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రిగా, ఈ సమాజం అభివృద్ధి, గౌరవ ప్రదమైన జీవితం, సమాన హక్కులు, సమాన అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి అడ్లూరి అన్నారు. ఈ డాక్యుమెంటరీ ప్రతి పాఠశాలకు, కళాశాలకు, ప్రతి కుటుంబానికి చేరుకొని ట్రాన్స్‌జెండర్ సమాజం పట్ల అవగాహన, గౌరవం, మానవత్వాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వివక్ష లేని, సమాన అవకాశాలు కలిగిన, ప్రతి ట్రాన్స్‌జెండర్ వ్యక్తి గౌరవంగా జీవించే తెలంగాణ నిర్మాణానికి మనమందరం కలిసి కృషి చేద్దామని మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.

మార్బుల్స్ అండ్ టైల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...

జగిత్యాల/గొల్లపల్లి (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 02: జిల్లాలోని గొల్లపల్లి మండల మార్బుల్స్ అండ్ టైల్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొంకూర్ గ్రామానికి చెందిన క్యాస లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లికి చెందిన భీమ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.
ప్రధాన కార్యదర్శిగా పాదం గణేష్ (వెనుగుమట్ల), క్యాషియర్‌గా ఎనగందుల భూమేష్ (చెందోలి), కోశాధికారిగా దూస రవి (భీమ్‌రాజ్‌పల్లి) నియామకమయ్యారు. ముఖ్య సలహాదారులుగా సుధాకర్, రవి, గణపతి, రాజేశంలను ఎన్నుకున్నారు. కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు

పట్టణంలోని పలు పోచమ్మ ఆలయాలను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ఆగష్టు 02:

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, కార్యవర్గం అడువాల జ్యోతి లక్ష్మణ్ లను ఘనంగా సన్మానం చేసి ఆశీర్వాదాలు అందజేశారు.అనంతరం జమ్మి గద్దె సమీపంలోని మా లక్ష్మి టెంపుల్‌ను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి ఆలయ కమిటీ సభ్యులు, కార్యవర్గం కూడా అడువాల జ్యోతి లక్ష్మణ్ లను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.తదుపరి దగ్గులమ్మ ఆలయం, మోతే శ్రీ తాతమ్మ ఆలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాలను కూడా సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని



పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్...

జగిత్యాల టౌన్ (మణి సాక్షి) న్యూస్ఆగస్టు 02:



జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు సాయిరాం కాలనీలో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అడువాల జ్యోతి లక్ష్మణ్ కాలనీవాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి సంప్రదాయ జానపద నృత్యంలో పాల్గొని ఉత్సవాల్లో ఉత్సాహాన్ని నింపారు. స్థానిక మహిళలు, భక్తులతో ఆప్యాయంగా మమేకమై వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, సాయిరాం నగర్ కమిటీ సభ్యులు కుమార్, వినోద్, గంగాధర్, ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భావాభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన కుమారి నీతి

భారతీయ విద్యా భవన్‌లో వైభవంగా భరతనాట్య అరంగేట్రం....

హైదరాబాద్, (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 2:

భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే భరతనాట్య కళా వైభవాన్ని ఆవిష్కరిస్తూ కుమారి నీతి అరంగేట్రం హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో అత్యంత వైభవంగా జరిగింది. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ సాంస్కృతిక వేడుకకు కళాభిమానులు, ప్రముఖులు, న్యాయ, సాంస్కృతిక, విద్యా రంగాలకు చెందిన విశిష్టులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నీతి ప్రతిభను అభినందించారు.కేవలం ఐదేళ్ల వయసులోనే భరతనాట్య సాధన ప్రారంభించిన నీతి, తన నృత్య ప్రదర్శనలో హావభావాలు, లయ, తాళం, నాట్య విన్యాసాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రతి అంశాన్ని శాస్త్రీయ సంప్రదాయానికి అనుగుణంగా ప్రదర్శిస్తూ తన సాధన, క్రమశిక్షణను ప్రతిబింబించింది. ఆమె ప్రదర్శనకు సభికులు నిలబడి చప్పట్లతో అభినందనలు తెలియజేశారు.సుకన్య -- శేషగిరిరావు రౌదూర్‌ల మనవరాలు, జాహ్నవి -- శ్రీనివాస్ రౌదూర్‌ల కుమార్తె అయిన నీతి ప్రస్తుతం లండన్‌లో నివసిస్తోంది. ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ మాజీ న్యాయమూర్తి సుధీంద్ర కులకర్ణి మనవరాలిగా ఆమెకు కళా, సాంస్కృతిక విలువలు కుటుంబం నుంచే అలవడ్డాయి.
నీతి తన తొలి భరతనాట్య శిక్షణను అమెరికాలోని డల్లాస్‌లో జనని గోపాలకృష్ణన్ వద్ద పొందింది. అనంతరం హైదరాబాద్‌లో ఆకాంక్ష తాడపత్రి వద్ద సాధన కొనసాగించి, ప్రస్తుతం లండన్‌లో ప్రముఖ నృత్య గురువు ఉషా రాఘవన్ పర్యవేక్షణలో ఉన్నత శిక్షణ పొందుతోంది. గురువుల మార్గదర్శకత్వం, నీతి అంకితభావం కలిసి ఈ అరంగేట్రాన్ని విజయవంతం చేశాయి.భరతనాట్యంతో పాటు నటన, గానం, జాజ్, బ్యాలెట్, టాప్ వంటి పాశ్చాత్య కళారూపాల్లోనూ శిక్షణ పొందుతున్న నీతి బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందుతోంది. బీబీసీ రేడియో అవార్డు పొందిన నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యమై ప్రశంసలు అందుకోవడంతో పాటు గాత్ర కళాకారిణిగా కూడా తన ప్రతిభను చాటుకుంది.యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్, శ్రీలంక హై కమిషన్ (యూకే), హైదరాబాద్‌లోని స్వచ్ఛ ఆఫ్ ఈక్వాలిటీ వంటి ప్రతిష్ఠాత్మక వేదికలపై ప్రదర్శనలు ఇచ్చిన నీతి, భారతీయ శాస్త్రీయ నృత్యాన్ని ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదంగా నిలబెడుతున్న యువ కళాకారిణిగా ప్రశంసలు అందుకుంది.
ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళలను విదేశాల్లో నివసిస్తూ కూడా అత్యంత నిబద్ధతో అభ్యసిస్తున్న నీతి భావితరాలకు ఆదర్శమని కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై భారతీయ కళా వైభవాన్ని చాటాలని ఆకాంక్షించారు.

